నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

శుక్రవారం 6 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 6, 2023 | ADILABAD | పేజీలు PAGES : 12



తానూర్ : సీఎం కేసీఆర్, మంత్రి అల్లోల, ఎమ్మెల్యే విఠల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న బేల్‌తరోడ గ్రామస్తులు



- తాజాగా ప్రాథమిక నోటిఫికేషన్‌ను జారీ చేసిన ప్రభుత్వం
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి అల్లోల, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి
- ప్రజలకు తగ్గనున్న దూరభారం, వ్యయం
- పటాకులు కాల్చి.. స్వీట్లు పంచుకొని సంబురాలు
- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

# చిరకాల స్వప్నం సాకారం

.. మధ్యపేజీలో



బేల్‌తరోడ గ్రామం

మాలేగాం గ్రామ పంచాయతీ

చెన్నూర్ పట్టణం

పార్‌పల్లి గ్రామం

**రెవెన్యూ డివిజన్ :** చెన్నూర్

**మండలాలు :** అస్నాద్ (మంచిర్యాల), పారుపల్లి (మంచిర్యాల), బేల్‌తరోడ(నిర్మల్), మాలేగావ్ (నిర్మల్)

## రెవెన్యూ డివిజన్‌తోపాటు నాలుగు మండలాల ఏర్పాటు

**ఉమ్మడి ఆదిలాబాద్** జిల్లావాసుల చిరకాల స్వప్నం నెరవేరింది. మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్‌ను రెవెన్యూ డివిజన్ చేయాలని.. కోటపల్లిలోని పారుపల్లి, చెన్నూర్ మండలంలోని అస్నాద్.. నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని మాలేగావ్, తానూర్ మండలంలోని బేల్‌తరోడలను మండలాలుగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ చాలా ఏండ్లుగా ఉంది. స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు.. స్థానిక నాయకులు, సర్పంచ్‌లు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి వినతులు సమర్పించారు. వీరు కేటీఆర్, కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడంతో కల సాకారమైంది. మంగళవారం మాలేగావ్, బేల్‌తరోడలను.. బుధవారం చెన్నూర్‌ను రెవెన్యూ డివిజన్, అస్నాద్, పారుపల్లిలను మండలాలుగా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. ఫలితంగా ప్రజలకు దూరభారంతోపాటు వ్యయం కూడా తగ్గనుంది. ఈ మేరకు స్థానిక నాయకులు పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబురాలు చేసుకున్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. *- కుభీర్/తానూర్, అక్టోబర్ 5*

# కేసీఆర్ టిఫిన్

- నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అమలు
- విద్యార్థులకు అందనున్న ముఖ్యమంత్రి అల్పాహారం
- ఆదిలాబాద్, నిర్మల్ స్టూడెంట్స్‌కు ప్రయోజనం
- తీరనున్న ఆకలి బాధలు.. విద్యార్థుల హర్షాతిరేకాలు..
- ప్రారంభించనున్న మంత్రి అల్లోల, ఎమ్మెల్యే రామన్న
- ఐదు రోజులపాటు ట్రయల్
- ఈనెల 24 నుంచి యథావిధిగా అమలు

..2లో



సీఎం కేసీఆర్ బ్రేక్ ఫాస్ట్ బ్రోచర్

**ప్రభుత్వ పాఠశాలల్లో** చదివే విద్యార్థులు దాదాపు నిరుపేదలే ఉంటారు. వీరు ఉదయం బడికి వచ్చేటప్పుడు ఏమి తినకుండా వస్తుండగా.. ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంది. ఇందు కోసం రాష్ట్ర సర్కారు 'ముఖ్యమంత్రి అల్పాహార పథకం'కు శ్రీకారం చుట్టింది. నేడు (శుక్రవారం) ప్రారంభించనుండగా.. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తు న్నారు. నిర్మల్ జిల్లాలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి.. ఆదిలాబాద్ జిల్లాలో ఎమ్మెల్యే జోగు రామన్న ప్రారంభించనున్నారు. ఫలితంగా ఆదిలాబాద్‌లో 1,422 బడుల్లోని 1,31,580 మందికి, నిర్మల్ జిల్లాలోని 50709 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. నేటి నుంచి ఐదు రోజులు ట్రయల్.. ఈనెల 24 నుంచి యథావిధిగా కొనసాగనుంది. *- ఆదిలాబాద్(నమస్తే తెలంగాణ)/నిర్మల్ అర్బన్, అక్టోబర్ 5*

# నయా జోష్

- బీఆర్‌ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపిన కేటీఆర్ పర్యటన
- అడుగడుగునా నీరాజనం.. కేరింతలతో ఉత్సాహం నింపిన యువత
- యువనేత గౌతంరెడ్డి నేతృత్వంలో ఏర్పాట్లు సక్సెస్

IV



నిర్మల్ బహిరంగ సభకు తరలివచ్చిన జనం (ఫైల్)

**బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్..** ఐటీ, పరిశ్రమల శాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) నిర్మల్ జిల్లా పర్యటన గులాబీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపింది. మహిళలు, యువతీయువకులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ప్రసంగానికి మంత్రముగ్ధులై జైకొట్టారు. ప్రతిపక్షాలపై సెటైర్లు వేస్తుండడంతో యువత కేరింతలు కొట్టారు. కాంగ్రెస్ పార్టీ సచ్చిన పీనుగ అనడంతో సభా ప్రాంగణం చప్పట్లతో మారుమోగింది. తాము చేస్తున్న అభివృద్ధి పనులు నిజమైతే బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి తమ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునివ్వడంతో మహిళలు చేతులు పైకెత్తి మద్దతు తెలిపారు. కాగా.. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తనయుడు, బీఆర్‌ఎస్ యువనేత అల్లోల గౌతంరెడ్డి పర్యటన ఏర్పాట్లను అన్నీతానై పర్యవేక్షించారు. సభ సక్సెస్ కావడంపై పలువురు ప్రశంసల వర్షం కురుపిస్తున్నారు. *- నిర్మల్, అక్టోబర్ 5(నమస్తే తెలంగాణ)*